అంకమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠ

సండ్ర వెంకటవీరయ్యను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వేంసూరు, డిసెంబర్ 5: వేంసూరులోని శ్రీఅంకమ్మ తల్లి ఆలయ శిఖర ప్రతిష్ఠా మహోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా జరిపారు. మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రేపు శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 5: మండలంలోని బుగ్గపాడు శ్రీవిశ్వధర్మ క్షేత్రంలో నెలకొని ఉన్న వల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠిని పురస్కరించుకొని శనివారం స్వామివారికి అభిషేకాలు, కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు వెల్లటూరి ప్రసాదాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజసాయిమందిరంలో అన్నదానం

అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు

పెనుబల్లి, డిసెంబర్ 5: మండలంలోని వీఎం బంజరలో ఉన్న శ్రీరాజసాయిమందిరంలో గురువారం భక్తులు అందించిన విరాళాలతో అన్నదాన నిర్వహించారు. అన్నదానం చేయాల్సిన వారు ముందుగా ఆలయ కమిటీకి తెలపాలని ఆలయ చైర్మన్ జన్నా రెడ్డి విజయ తెలిపారు. కార్యక్రమంలో జన్నారెడ్డి నర్సింహారెడ్డి, నీలాపు ఉమారాణి, సుబ్రహ్మణ్యం, శ్యామల, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక

ఖమ్మం సిటీ, డిసెంబర్ 5: ఈ నెల రెండవ వారం నుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌సీఏ అండర్-14 ఇంటర్ స్కూల్స్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఇందులో పాల్గొనే జట్టును ఎంపిక చేసేందుకు ఈ నెల 7వ తేదీన ఉదయం 10.00 గంటల నుంచి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఎంపిక పోటీలు ఉంటాయి. పాల్గొనదలిచిన క్రీడాకారులు పుట్టిన తేదీ సర్టిఫికెట్‌తో స్టేడియంలో హాజరు కావాలని హెచ్‌సీఏ జిల్లా కో-ఆర్డినేటర్ ఎండీ మసూద్‌షాషా, సెక్రటరీ చేకూరి వెంకట్, నిర్వాహకుడు ఎండీ ఫారూక్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. 01 సెప్టెంబర్ 2010 నుంచి 31 ఆగస్ట్ 2012 మధ్యన జన్మించిన వారు అర్హులని వివరించారు.

కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థినులు

మొక్కలు నాటుతున్న అధ్యాపకులు; విద్యార్థినులు

కొణిజర్ల, డిసెంబర్ 5: స్థానిక గిరిజన సంక్షేమ మహిళ గురుకుల కళాశాలలో లైఫ్ సైన్స్ డిపార్ట్‌మెంట్ విభాగాలు సంయుక్తంగా ప్రపంచ నేల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డీ శ్రీవాణి మాట్లాడుతూ నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఎం నవ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్లు కేపీ ఐశ్వర్య, బోటని హెచ్‌ఓడీ ఏ దీప్తి, కే రజిత, కే రజిని, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

మామిళ్లగూడెం, డిసెంబర్ 5: లారీ ఢీకొడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన పురోహితుడు వ్యాకరం మారుతీకిషోర్, గురువారం ఖమ్మంలోని తన కూతురు ఇంటికి బైక్‌పై బయల్దేరాడు. కొత్త బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. అతడు అక్కడికక్కడే మృతిచెందా డు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి పోలీసులు తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I,THASLEEM SULTHANA CHANGED MY NAME AS MOHAMMED THASLEEM SULTHANA W/O MOHAMMED GOUSE R/O. H.NO. 8-1-26, GATTAIGUDEM, PALONCHA - 507115, BK DIST TG.
KMM

WANTED

★ప్రముఖ ప్రసిద్ధిగాంచి కంపెనీలో Team Leaders గా కొత్తగూడెం పరిపర ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను., Qly. 10th, ఆపైన, Age : 25సం॥పైన, సంప్ర ॥ 9393055164
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

పరిశ్రమల స్థాపనలో తెలంగాణ ముందంజ

మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల

మెగా ఫుడ్‌పార్క్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల, మాట్లాడుతున్న మంత్రులు

పెనుబల్లి (సత్తుపల్లి), డిసెంబర్ 5: పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉంటుందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని బుగ్గపాడులో 202 ఎకరాల్లో వంద కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన మెగాఫుడ్ పార్క్‌ను గురువారం మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ యువత కోసం అనేక పరిశ్రమలు తెలంగాణలో స్థాపించడం జరిగిందని, పరిశ్రమలకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం ఉంటుందని, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి ముందు వరుసలో ఉంటున్నారని ఆయన అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి జలగం వెంగళ్‌రావు హయాంలో జిల్లా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.

రైతులు, యువత అభివృద్ధి చెందాలి: తుమ్మల

ఈ ప్రాంతంలోని రైతులు, యువత అభివృద్ధి చెందాలన్నదే నా ఆకాంక్ష. వారి కోసం ఎంతకష్టమైనా పడతానన్నారు. ఫుడ్‌పార్క్ ఆనాడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, మళ్లీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి రైతు పండించిన పంటను మెగా ఫుడ్‌పార్క్‌కు తీసుకువచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ ప్రాంత యువత ఉద్యోగ కల్పనలో ముందంజలో ఉండాలన్నదే నా ఆకాంక్ష అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మౌలిక, పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ జగ్గా నిర్మల, గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్ దత్, నాయకులు మట్టా దయానంద్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆటోల బంద్

రఘునాథపాలెం, డిసెంబర్ 5: బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం కారణంగా తాము తీవ్రంగా నష్టపోతున్నామని, కిరాయిలు లేకపోవడంతో ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నదని ఆటో యూనియన్ సంఘాల నాయకులు జిల్లా ఉపేందర్, పేరబోయిన మోహన్‌రావు, శ్రీనివాస్, లక్ష్మీ నారాయ ణ ఆవేదన వ్యక్తం చేశారు. తమను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆటోల బంద్ వాల్ పోస్టర్‌ను వారు గురువారం నగరంలో ఆవిష్కరించారు. బంద్‌ను విరమించుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలుమార్లు కోరారని, తమ డిమాండ్లపై చర్చలకు మాత్రం పిలవడం లేదని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12వేలు ఇవ్వాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంద్‌కు సహకరించాలని కోరుతూ ఇన్‌చార్జ్ డీటీవో వరప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు విజయ్, బద్రి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం, డిసెంబర్ 5: 2024-25 విద్యా సంవత్సరానికి గాను యూటీఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో జరిగిన మహాసభలో ఈ కమిటీని సభ్యులందరూ ఆమోదించి ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మండల ప్రధాన కార్యదర్శి ఇ వీరయ్య వ్యవహరించారు. అధ్యక్షుడిగా అనుమోలు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కంచర్ల శ్రీనివాసరావు, టీ రత్నమ్మ, కోశాధికారిగా నీలం సైదారావు, కార్యదర్శులుగా ఎన్ అజయ్‌కుమార్, టీ వెంకటకృష్ణ, అనితారెడ్డి, సీహెచ్ శివపార్వతి, ఆర్ భరత్, జీవన్, సుధాకర్, పుల్లారావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో క్రీడా కన్వీనర్ ఎం ధనలక్ష్మి, టీఎస్‌ఆర్‌డబ్ల్యూఎస్ కే కృష్ణవేణి, ఎస్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహాల రక్షణ చట్టం చేయాలి

మాట్లాడుతున్న ఐద్వా నాయకురాళ్లు

పెనుబల్లి, డిసెంబర్ 5: కులాంతర వివాహాలకు రక్షణ చట్టం చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వాలు, పోలీసులు కాపాడాలని ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెనుబల్లి ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయప్రోలు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కొంగరి నాగమణిని గత నెల 10న దళిత యువకుడు శ్రీకాంత్ వివాహం చేసుకున్నాడని, ఆమె సోదరుడు నడిరోడ్డుపై హత్య చేశాడని అన్నారు. నాగమణిపై హత్యకు పాల్పడిన ఆమె అన్నను శిక్షించాలని, ఇంటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మదాసు నాగమణి, గోళ్ల పద్మ, ప్రియ, పిట్టల లక్ష్మి, నల్లబోతుల భారతి, సరస్వతి, చిలక రమణ పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో మెరుగైన దిగుబడి

మాట్లాడుతున్న ఏవో ఉమానగేశ్

ఖమ్మం రూరల్, డిసెంబర్ 5: భూసార పరీక్షల ఫలితాలకు అనుగుణంగా పంటలను సాగు చేస్తే మెరుగైన దిగుబడి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమానగేష్ అన్నారు. ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సం సందర్భంగా భూసార పరీక్షల విధానం-ప్రయోజనాలపై మండలంలోని గోళ్లపాడు గ్రామంలోగల రైతు వేదికలో రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. భూమి సారవంతం ఆధారంగానే పంటల సాగు చేపట్టాలన్నారు. ఇష్టారీతిన పంటల సాగు చేపట్టవద్దని కోరారు. సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలన్నారు. భూ పరీక్షకు మట్టిని తీసే విధానంపై అవగాహన కల్పించారు. ఏఈవో కావ్య తదితరులు పాల్గొన్నారు.

'టెలీమానస్ అండ్ యాంటీడ్రగ్స్' కార్యక్రమం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యబృందం

మధిర, డిసెంబర్ 5: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధిర సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్, డాక్టర్ రామ్మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో 'టెలీ మానస్ అండ్ యాంటీడ్రగ్స్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మానసిక ఒత్తిడి, పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం, తాగుడు మాన లేకపోవడం, ఇతర మానసిక సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు, అధ్యాపకులు జాగ్రత్తలను చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ ఆర్ లత, ఎన్ఎస్ఎస్ పీవో బీ తౌరియా, లైబ్రరియన్ కే గురవయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతోన్మాద హింసను నిరసించాలి

మాట్లాడుతున్న ఆవుల అశోక్

ఖమ్మం, డిసెంబర్ 5: బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై సాగుతున్న మతపరమైన హింసను పౌర సమాజం నిరసించాలని సీపీఐ-ఎంఎల్ (మాస్ లైన్) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్ కోరారు. స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనారిటీలపై ఎక్కడ దాడులు జరిగినా స్పందించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై, బుద్ధి జీవులపై ఉందని అన్నారు. బంగ్లాదేశ్‌లో మతపరమైన హింసపై పౌర సమాజం స్పందించాలని కోరారు. డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, నాయకులు కె.శ్రీను, లక్ష్మణ్, రాకేశ్, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

వైరారూరల్, డిసెంబర్ 5: మండలంలోని రెబ్బవరం గ్రామంలో గల జడ్పీహెచ్ ఎస్ ఉపాధ్యాయులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాచకోటి విద్యార్థులు విద్యార్థులు ఘర్షణ పడుతుండగా ఉపాధ్యాయుడు నియంత్రించే ప్రయత్నం చేయగా విద్యార్థులు దాడి చేయడంతో గాయపడిన ఉపాధ్యాయుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. అందుకు ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దొడ్డావరప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలను సందర్శించిన ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ నవీన్‌కుమార్

కొణిజర్ల, డిసెంబర్ 5: మండలంలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కే నవీన్‌కుమార్ గురువారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం తాజా కూరగాయలు, ఆకుకూరలు, నాణ్యమైన సరుకులతో భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో తాగునీరు, మూత్రశాలలను, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మాదినేని నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్

సిబ్బందికి సూచనలు చేస్తున్న తహసీల్దార్ ఉషాశారద

ఎర్రుపాలెం, డిసెంబర్ 5: స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ మన్నె ఉషాశారద సిబ్బందితో కలిసి గురువారం సందర్శించారు. రైతులు తీసుకు వచ్చే వడ్లలో తేమశాతం 17 శాతం లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. కేంద్రాన్ని వచ్చే రైతులను ఇబ్బంది పెట్టకుండా ఒడ్లు కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు ఎస్ రవికుమార్, రాజశేఖర్, ఏఈవో బాలకృష్ణ, ఐకేపీ గ్రామ దీపిక జ్యోతి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారుల తనిఖీలు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న సరిత

తిరుమలాయపాలెం, డిసెంబర్ 5: మండలంలోని బీరోలు, దమ్మాయిగూడెం, రాజారం గ్రామాల్లో గురువారం డివిజనల్ వ్యవసాయ సంచాలకులు బీ సరిత ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఆయా గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారామరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

భద్రాచలం, డిసెంబర్ 5: భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఏపీలోని ఎటపాక మండలం గుండాల ఇసుక ర్యాంపు వద్ద స్టాక్ పాయింటు నుంచి గురువారం సాయంత్రం ట్రాక్టర్‌లో ఇసుకతో వస్తుండగా ఎస్సై వీఎన్ రావు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎర్రుపాలెం విద్యార్థి చంద్రకళ ఎంపిక

ఎర్రుపాలెం, డిసెంబర్ 5: ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన ఆధ్వర్యంలో సీనియర్ మహిళా విభాగం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు ఎర్రుపాలెం గ్రామానికి చెందిన చంద్రకళ ఎంపికైందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికం కృష్ణ ఫర్ తెలిపారు. బుధవారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఎంపికల్లో చంద్రకళ ఎంపికైంది. ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే పాల్గొననున్నట్లు తెలిపారు.

రేపటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

మాట్లాడుతున్న అధికారులు

తిరుమలాయపాలెం, డిసెంబర్ 5: శనివారం నుం చి 9వ తేదీ వరకు మండలంలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీల ను విజయవంతం చేయాలని తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. గురువారం మండలం పరిషత్ కార్యాలయంలో జరిగిన సీఎం కప్ సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని తిరుమలాయపాలెం, కాకరవాయి, బీరోలు, జల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పోటీలకు అన్ని ఏర్పాట్లును చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో శిలార్, ఎస్సై జగదీశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపటిలోగా సీఎం కప్-2024కు క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

మధిర, డిసెంబర్ 5: శనివారం నుంచి 9వ తేదీ వరకు మధిర పట్టణ స్థాయి సీఎం కప్-2024 క్రీడా పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్‌బాల్, యోగా, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. వాలీబాల్‌కు 18 సంవత్సరాల లోపు క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని, అథ్లెటిక్స్‌లో 14, 20 సంవత్సరాల లోపు వారు, 20 సంవత్సరాలు పైబడిన వారికి వేర్వేరుగా, యోగాకు వేర్వేరు వయస్సు గ్రూపులకు పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునే వారు 9492967673 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

తెలుగు పీజీసీఆర్‌టీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

బోనకల్లు, డిసెంబర్ 5: బోనకల్లులోని కేజీబీవీలో తాత్కాలిక పద్ధతిన మార్చి -2025 వరకు పనిచేసేందుకు తెలుగు-పీజీసీఆర్‌టీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ స్పెషలాఫీసర్ కే సక్కుబాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఎంఏ, బీఈడీ పూర్తి చేసి ఉండాలని, దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్, బయోడేటాతో శుక్రవారం ఉదయం 10నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మాజీమంత్రి హరీశ్‌రావు అరెస్టు పిరికిపంద చర్య: మున్సిపల్ చైర్‌పర్సన్

మొండితోక లత

మధిర, డిసెంబర్ 5: మాజీమంత్రి హరీశ్‌రావును కాంగ్రెస్ ప్రభు త్వం హైదరాబాద్‌లో గురువారం అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత ఖండించారు. గురువారం ఆమె మధిరలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారేంటీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని, అమలు చేయాలని కోరితే పోలీసులతో తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె ఖండించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, మొండితోక జయాకర్, బిక్కి ప్రసాద్, కర్నాటి శ్రీనివాసరావు, కొఠారి రాఘవరావు, ఓంకార్, గద్దల స్వామి పాల్గొన్నారు.

నర్సింహారావుకు నివాళి

నర్సింహారావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న లింగాల

ఎర్రుపాలెం, డిసెంబర్ 5: మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన స్వర్ణ నర్సింహారావు దశదినకర్మ గురువారం జరిగింది. జడ్పీ మాజీ చైర్మన్ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు హాజరై నర్సింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో మధిర మార్కెట్ కమిటీ మాజీచైర్మన్లు చావా రామకృష్ణ, చిత్తారు నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, రామకోటయ్య, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పవన్‌కుమార్, గౌర్రాజు రవి, శ్రీనువాసులరావు, తిరుపతి రావు, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రకాశ్, బాలరాజు, కృష్ణ, షేక్ బాజీ ఉన్నారు.

చినబాబుకు చంద్రావతి నివాళి

వైరాటౌన్, డిసెంబర్ 5: సీపీఎం సానుభూతిపరుడు, ఐద్వా నాయకురాలు కొమ్మన అరుణ భర్త, చినబాబు దశదిన కర్మ గురువారం వైరాలో జరిగింది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి హాజరై చినబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వై రామన్, కట్టా కృష్ణార్జున్‌రావు, మద్దెల రవి, ఏదునూరి పద్మజ, శ్రీనివాస్, అప్పం సురేశ్, మోటపోతుల సురేశ్, గుజ్జర్లపూడి దేవరాజు, నందిగామ మనోహర్ ఉన్నారు.

ఉడుగు రామయ్యకు నివాళి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 5: మండలంలోని కొక్కెరేణి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఉడుగు రామయ్య (90) గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, జడ్పీటీసీ బెల్లం శ్రీను తదితరులు రామయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా బీరోలులో మృతిచెందిన గుండా ఉత్తరారెడ్డి మృతదేహానికి నివాళి అర్పించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616